విలేఖర్లు కావలెను
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, ఆర్ సి ఇన్చార్జ్‌లు, మండల రిపోర్టర్‌లు కావలెను.
సంప్రదించ వలసిన నెంబర్:
7095999737,9908103501

PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:16 ఎడిటర్: రాపోలు లింగస్వామి 16 -09 -2026 బుదవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## అసెంబ్లీలో 22ఎపై చర్చ.. రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 15: రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 22ఎపై చర్చ బుధవారం అసెంబ్లీలో 22ఎ పై చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఈ సందర్భంగా 22ఎ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, సీఎస్ సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్ బాబు, వివేక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఎ, ఎల్ నినోపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి డిప్యూటీ సీఎం నవంబర్19 నుంచి 'రాజీవ్ యువ వికాసం' తొలి విడత సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఆయన సమీక్షించారు. రూ. లక్ష లోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు రూ.25కోట్ల నిధుల విడుదల చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో కేంద్రీకృత




వంటశాలలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ గురుకులాల పూర్వ విద్యార్థుల సమగ్ర డేటాబేస్ రూపొందించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల స్థితిగతులపై సీఈఎస్ఎస్‌తో సమగ్ర అధ్యయనం చేపట్టాలని తెలిపారు. స్టడీ సర్కిళ్ల పనితీరుపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఎస్సీ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. 26 ఏకలవ్య పాఠశాలల నిర్మాణ ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు అధికారులు వివరించారు. ఈ సమీక్షకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సంక్షేమ శాఖ అధికారులు హాజరయ్యారు.

## హైదరాబాద్‌లో అద్భుతం.. 3.8 లక్షల వజ్రాలతో కొలువుదీరిన గణపయ్య

ప్రతి ఏటా ప్రత్యేక్యమైన, విభిన్నమైన వినాయకుడి విగ్రహాలను చూస్తూనే ఉంటాం. కరెన్సీ గణపతి, కూరగాయల గణపతి ఇలా రకరకాల రూపంలో గణనాథుడు దర్శనమిస్తుంటాడు. అయితే ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో గణేశుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. 24 క్యారెట్ల బంగారంతో,3 లక్షల 83వేల అమెరికన్ డైమండ్లతో తయారు చేసిన ఈ గణపయ్య విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బేగంబజార్‌లోని లీచీ పర్ల్ సెట్ జ్యువెలరీ షాపులో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈ బంగారు గణపయ్య దర్శనమిస్తున్నాడు. వజ్రాలతో కొలువుదీరిన గణేశుణ్ని చూసి తరించడానికి భక్తులు తరలి వస్తున్నారు. బంగారు నిగనిగలతో, వజ్రాల




ధగధగలతో వెలిగిపోతున్న వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. జ్యువెలరీ షాపు యజమాని ఆధార్ అగర్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాది వినాయక చవితి కోసం ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా చేయించామని చెప్పారు. గత రెండేళ్లుగా తమ షాపులో గణేశ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ సారి దశావతారాన్ని గుర్తు చేసేలా విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు. ముంబైలోని లాల్‌బాగ్‌చా రాజా, తిరుపతిలోని వేంకటేశ్వర స్వాముల రూపాలను స్ఫూర్తిగా తీసుకుని ఈ బంగారు ప్రతిమను తయారు చేశామని వెల్లడించారు. ఈ విగ్రహాన్ని చేయడానికి 8 మంది నిపుణులు 8 నెలల పాటు కష్టపడ్డారన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

కోదాడ, సెప్టెంబర్ 15: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు భవానీ నగర్ లో వరసిద్ధి



వినాయక దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భవానీ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కోదాడ శాసనసభ్యులు నలమాధ పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవాని నగర్ లో వరసిద్ధి వినాయక దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో తొలి పూజ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు భవానీ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు వినాయకుని దయ వలన విఘ్నతలు తొలగి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండి అభివృద్ధి చెందాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక దేవాలయ చైర్మన్ ముంద్రా రామారావు, 19 వ వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కేఎల్ ఎన్ ప్రసాద్, బాల్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు హాజీ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ఫోటు రంగారావు, అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మారేళ్ల వెంకటరెడ్డి, దేగ కొండయ్య, దేగ శ్రీధర్, బాడిషా రామరావు, లాయర్ రామకృష్ణ, జెట్టి కొండారెడ్డి, బొబ్బ సత్యనారాయణ రెడ్డి, జెట్టి లచ్చిరెడ్డి, కడివేటి బాబురావు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారిని అరెస్ట్ చేయవద్దు

హైదరాబాద్, సెప్టెంబర్ 15: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేసిన వారిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మంగళవారం హైకోర్టులో కేసీఆర్ ఫాంహౌస్ అంశంపై లంచ్ మోషన్ పిటిషన్‌ను విచారించింది. వారికి నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల ఉన్న కేసులో వారిని ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అరెస్ట్ చేయొద్దని చెప్పినా.. మళ్లీ ఎలా అరెస్ట్ చేస్తారంటూ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. సెప్టెంబర్ 7వ తేదీన తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి



రోజుల పాలన విఫలమైందంటూ బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ వద్ద ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, విజయ్ కుమార్ రెడ్డి.. అసెంబ్లీ స్పీకర్ జి ప్రసాద్ కుమార్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారిని శాసన మండలి సమావేశాల్లో పాల్గొనకుండా సస్పెన్షన్ వేటు వేశారు. అంతేకాకుండా.. ఈ బీఆర్ఎస్ పార్టీ ఆందోళనకు ఎర్రవెల్లిలోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌస్ నుంచి కుట్ర జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. స్పీకర్ పై వ్యాఖ్యలకు నిరసనగా.. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నేతలు, కార్యకర్తలు నిరసన నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతాన్ని బీఆర్ఎస్ శ్రేణులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేశారు. ఈ చర్యపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## ఈనెల 17 న హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన



హైదరాబాద్, సెప్టెంబర్ 15: సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ.రాధా కృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ.. ఈనెల 17 న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ వస్తున్నారని తెలిపారు. 17 న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కు చేరుకొని ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయని అన్నారు.

## ఈ నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్ క్యూర్ పరిధిలోని ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం కింద నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20,2026 వరకు పొడిగించారు. రెండో శనివారం, ఆదివారం, పండుగలు, ఇతర వరుస సెలవుల కారణంగా దరఖాస్తుల గడువును పొడిగించాలని వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తులు అందాయి. వాటిని పరిశీలించిన అనంతరం దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20 వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16అసెంబ్లీ సమర్పణకు చివరి తేదీ



నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైన చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, ముషీరాబాద్, గోషామహల్ పరిధిలో నిర్మించనున్న టవర్ల లోని ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల ముగిసినప్పటికీ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వరుస సెలవులు, పండుగలను దృష్టిలో ఉంచుకొని గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత నాలుగు నియోజకవర్గాల ప్రజలు ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని, సెప్టెంబర్ 20 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని వి.పి. గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## సూపర్ ఎల్‌నినో.. సంసిద్ధత ఏదీ?!

రెండేళ్ల పాటు దేశాన్ని కరోనా మహమ్మారి అతలాకుతలం చేసిన క్లిష్ట సమయంలో దేశ ప్రజలకు ఆహార భద్రత అందించింది వ్యవసాయ రంగమే. ఆ సమయంలో దాదాపుగా అన్ని రంగాలు పడకేశాయి. కానీ వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు దేశాన్ని ఆదుకున్నాయి. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ కూడా రైతాంగం ఏ ఒక్క ఏడాదీ వ్యవసాయాన్ని వదలకపోవడం వల్లనే అది సాధ్యపడింది. ప్రపంచంలోని అనేక దేశాలు..చివరకు అగ్ర దేశాలు సైతం కరోనా సమయంలో తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొన్నాయి. కానీ, భారత్‌కు ఆ దుస్థితి ఎదురుకానందుకు రైతాంగానికి దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు.నేడు రైతాంగం కరోనాను మించిన కష్ట కాలాన్ని సూపర్ ఎల్‌నినో రూపంలో ఎదుర్కొంటున్నది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఫలితంగా... దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో దాదాపు 20కి పైగా ప్రాంతాల్లో సగటు సాగు 50శాతానికి మించ లేదని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.దేశవ్యాప్తంగా నిలకడలేని వాతావరణ పరిస్థితులు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో అసాధారణంగా 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో బలమైన వడగాలులు వీస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే దేశ వాతావరణం ఎంత అస్థిరంగా ఉందో అర్థం అవుతోంది. కరోనాలో కొంత ఆలస్యంగానైనా శాస్త్రజ్ఞుల కృషి వల్ల ప్రజల ప్రాణాలు నిలబెట్టగలిగిన వ్యాక్సినేషన్లు వచ్చాయి. ఆ సమయంలో కేంద్రం,రాష్ట్రాలు కలిసికట్టుగా ఉమ్మడి కార్యాచరణతో పనిచేయడం వల్ల ప్రజల్లో భరోసా ఏర్పడింది. నష్ట తీవ్రత తగ్గింది. కానీ ఇప్పుడు ఈ ఎల్‌నినో విపత్తును ఎదుర్కోవడానికి కేంద్రం,రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేయడం లేదు.ఎల్‌నినో ప్రభావం మరింత ఎక్కువగా 2027సంవత్సరం చివరి వరకూ కొనసాగుతుందని భారత వాతావరణశాఖ స్పష్టం చేసింది.కానీ ఆశ్చర్యకరంగా ఉమ్మడి జాబితాలో ఉన్న వ్యవసాయ రంగంలో ఏర్పడిన ఈ అసాధారణ పరిస్థితులను కలిసికట్టుగా ఎదుర్కోవడానికి దేశంలోని అన్ని రాష్ట్రాలతో కేంద్రం సమన్వయం చేసుకోవడం లేదు. కరోనా విపత్తు సమయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో తరచుగా జూమ్ సమావేశాలు నిర్వహించి అందరి సలహాలు,సూచనలు స్వీకరించి వారికి దిశానిర్దేశం చేశారు.ఆ చర్యలు సత్ఫలితాలనిచ్చాయి.కరోనాలో అదృష్టవశాత్తూ దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తాత్కాలికంగానైనా రాజకీయాలను పక్కన పెట్టాయి. ఐక్యంగా ప్రజలను ఆదుకోవడానికి సిద్ధపడ్డాయి.ఇప్పుడు కూడా అటువంటి సుహృద్భావ వాతావరణం అత్యంత అవసరం. రైతాంగం కష్టాల్లో ఉన్నదంటే అర్థం దేశ ప్రజలందరూ ఇబ్బందుల్లో ఉన్నట్టే.కానీ ఎల్‌నినో నేపథ్యంలో రాజకీయాలకే అందరూ ప్రాధాన్యం ఇస్తున్నారు. సాగునీటి కొరత ముంచుకొచ్చిన తరుణంలో వరి,చెరకు వంటి అధిక నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవద్దని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రైతాంగానికి సలహా ఇచ్చాయి. దానిని తప్పుపడుతూ అక్కడి ప్రతిపక్ష పార్టీలు పాలక పక్షాలను విమర్శిస్తున్నాయి. తమ రాజకీయ ప్రయోజనాల కోసం రైతాంగాన్ని రెచ్చగొడుతున్నాయి. సాగునీరు అందుబాటులో లేనప్పుడు పుష్కలంగా నీరు అవసరమయ్యే పంటలు వేయడం వల్ల చివరకు రైతులే నష్టపోతారు. అందుబాటులో లేని నీటిని ఇవ్వడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదు. అదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం పోలవరం కుడి, ఎడమ కాలువల ద్వారా రైతాంగానికి నీళ్లు ఇవ్వగలుగుతోంది. అలాగే, వెలిగొండ మొదటి దశను పూర్తిచేసి కింది ఆయకట్టుకు నీళ్లు ఇవ్వగలిగింది. ఇటువంటి పరిస్థితి ఇతర రాష్ట్రాలలో లేదు. ఆయా రాష్ట్రాలలోని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నవారిని విమర్శించడం వల్ల సమస్య పక్కదారి పడుతుందే తప్ప, రైతాంగానికి ఊరట లభించదు.నిజానికి దేశంలోని అత్యధిక శాతం రైతాంగం ప్రతికూల పరిస్థితులలో కూడా సంప్రదాయ పంటలే వేస్తున్నారు.ప్రభుత్వాలు హెచ్చరించినా పంట మార్పిడికి అనుకూలంగా లేరు.ఇందులో ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. సాగునీరు తక్కువగాఅవసరమయ్యే పంటలు వేసుకోవడానికి రైతాంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. వరి, చెరుకు, గోధుమ వంటి వాటికి ప్రత్యామ్నాయంగా పంటలు వేసుకోవడానికి తగిన ప్రోత్సాహకాలు అందించాలి.అయితే పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్లకు పలు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించే ప్రభుత్వాలు రైతాంగం దగ్గరకు వచ్చేసరికి తగిన రాయితీలు కల్పించడానికి మొగ్గుచూపడం లేదు.ప్రతిపక్షంలో ఉండగా రైతాంగం పట్ల ఆవేదన వ్యక్తం చేసే పార్టీలు ఎన్నికల్లో గెలిచి అధికారపీఠం ఎక్కాక రైతుల్ని పట్టించుకోకపోవడం ఓ చేదు వాస్తవం. పైగా, ఇటీవలి కాలంలో అటు పార్లమెంటు ఉభయ సభలలో కానీ, రాష్ట్రాల చట్టసభలలో కానీ వ్యవసాయంపై సమగ్రంగాచర్చ జరగడం లేదు.సాధా రణంగా చట్టసభల వర్షాకాల సమావేశాలలో తప్పనిసరిగా వ్యవసాయంపై ప్రభుత్వాలుతమంతట తామే చర్చకుఅనుమతించే సంప్రదాయంచాలా కాలంకొనసాగింది.అలాగే కరువు పరిస్థితి ఏర్పడినప్పుడు ఉభయసభలలో ఆ రోజు జరగాల్సిన బిజినెస్ మొత్తాన్ని వాయిదావేసి రోజంతా కరువు పరిస్థితులపై చర్చించి సభ్యుల సలహాలు, సూచనలను స్వీకరించి చివరిగా ప్రభుత్వం ఓ విధాన ప్రకటన విడుదలచేసే సంప్రదాయం కూడాచాలా కాలం ఉండింది.జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉండగా.వ్యవసాయంపై విలువైన సూచనలుఅందించే ప్రొఫెసర్ ఎన్.జి.రంగాలోక్‌సభకు ఎన్నిక కావాలనే ఉద్దేశంతో ఆయనపై పోటీ చేసిన అభ్యర్థిని బ్రతిమలాడి పోటీ నుంచి విరమింపజేసిన సంఘటన వ్యవసాయంపట్ల నెహ్రూకు ఉన్న చిత్తశుద్ధిని ఎత్తి చూపుతుంది.

# అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదు

**– హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలి**
**– రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భారతరత్న అంబేద్కర్ పై అవాకులు చవాకులు పేలుతూ అవమాన పరుస్తూ భారత



రాజ్యాంగాన్ని సైతం అపహాస్యం పాలు చేస్తూ మత విద్వేషాలను కులవిద్వేషాలను రెచ్చగొడుతూ విర్రవీగుతున్న హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్)ను వెంటనే యుఏపిఏ చట్టం కింద అరెస్ట్ చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పై అవాకులు చవాకులు పేలుతూ విషం చిమ్ముతున్న మతతత్వ ఉగ్రవాది హమారాప్రసాద్ ను కఠినంగా శిక్షించాలన్నారు. సామాజిక న్యాయం కోసం సమసమాజ స్థాపన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనం కుల నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు మహిళలు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లను కల్పించి దేశ సౌభ్రాతృత్వానికి సమైక్యతకు సమగ్రతకు అభివృద్ధికి దశ దిశ నిర్దేశకత్వాన్ని చూయించిన మార్గదర్శకుడుఅంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మూడ్ గణేష్, పసుపులేటి వీరబాబు, జేబీ శౌరి, నాగ సీతారాములు, ఎర్రా కామేష్, నయీమ్ ఖురేషి, లక్ష్మణ్ నాయక్ లతోపాటు టీఈఏఎం రాష్ట్ర కన్వీనర్, అభ్యుదయ అధ్యాపకులు దాసరి రమేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ యోధుడు సయ్యద్ రషీద్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిఏ ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం నుండి శంకర్, ఆర్గనైజర్ బూర్గుల కరుణాకర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతోటి పాల్,టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, సంఘ ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరం వరప్రసాద్, ప్రముఖ అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్, రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు డి.సుధాకర్, జె.ఉపేందర్, సోషల్ యాక్టివిస్ట్ మెంటం బలరాం, యోగా మాస్టర్ గుమలాపురం సత్యనారాయణ, మహిళా నాయకురాళ్లు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాళ్లు బడికల పుష్పలత, కుంచె లావణ్య, మహిళా సమాఖ్య క్రియాశీలక నాయకురాలు కరీష రత్నకుమారి,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి,నాయకురాలు దార్ల లక్ష్మి, మైనారిటీ నాయకురాలు కైసర్, స్వరూప, ప్రముఖ అంబేద్కర్ వాదులు బి.బిక్కులాల్, నల్లం శంకర్, పృథ్వీరాజ్, జే.శ్రీను, కే.సాగర్,జూలూరుపాడు నుండి ఈ తిరుపతి ప్రభాకర్, పెనగడప శ్రీను, ఇతర నాయకులు రాజేశ్వరరావు, అంతోటి రాజు, ఉమామహేశ్వర్, దేవానంద్, వెంకటేశ్వర్లు, జి.మోహన్, అబ్దుల్లా, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల ఆదర్శ్, కేదాసి కిరణ్, అప్రయిమ్ చింటూ, సుమన్, అఖిల్, కళాబృందం నుండి కవుటూరి రాము బృందం పాల్గొన్నారు.

# యువత "మోక్షగుండం విశ్వేశ్వరయ్య"ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**– సింగరేణి డైరెక్టర్లు సూర్యనారాయణ, తిరుమల రావు**
**– ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):యువత "మోక్షగుండం విశ్వేశ్వరయ్య"ని స్ఫూర్తిగా తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్లు సూర్యనారాయణ, తిరుమలరావులు అన్నారు.మంగళవారం సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్



ఎదురుగా గల మోక్షగుండం విశ్వేశ్వరయ్య చౌక్ ఆవరణలో భారత దేశం గర్వించే సివిల్ ఇంజినీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ డైరక్టర్(ఈ అండ్ఎం) ఎం.తిరుమలరావు, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్లలో ఒకరుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎదగడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. భారతదేశం యొక్క ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత యువత మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకొని ఇంజనీరింగ్ లో ప్రగతిని తీసుకురావడానికి తమ వంతు కృషి చేయడానికి పూనుకోవాలన్నారు. ఈనాడు భారతదేశంలో ప్రతిష్టాత్మక మైనటువంటి ఇంజనీరింగ్ ప్రాజెక్టులను చేపట్టడం కోసం పునాదులు వేయడం మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో కూడా సాగిందని చెప్పుకోవచ్చు అని తెలియజేశారు. ప్రతీ ఏడాది ఒకొక్క థీమ్ తో ఈ యొక్క ఇంజనీర్స్ డే చేసుకుంటున్నామని ఈ ఏడాది "డిజిటలైజేషన్ ద్వారా స్థిరమైన భవిష్యత్తు కోసం స్మార్ట్ ఇంజనీరింగ్" అనే థీమ్ తో నిర్వహించుకుంటున్నామని ఇంజనీర్లు ప్రస్తుతం ఉన్న ఆధునిక టెక్నాలజీలను ఉపయోగిస్తూ విలువలతో కూడిన ఇంజనీరింగ్ పని తనంతో నాణ్యమైన ప్రాజెక్టులను నిర్మించి భావి తరాల వారికి అందించి భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జీఎం(సివిల్) ఆర్.సతీష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(ఈ అండ్ ఎం)ఎం.తిరుమల రావు, (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, జిఎం(సిపి అండ్ పి) ఏ.మనోహర్, జనరల్ మేనేజర్(పి అండ్ పి)జి.దేవేందర్, జిఎం(ఆర్ అండ్ డి) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాధం, జిఎం(ఈ అండ్ఎం) వర్క్ షాప్ అండ్ఎనర్జీ మేనేజ్మెంట్)కె. శ్రీనివాసులు, డిజిఎం(సివిల్) జి.సూర్యనారాయణ, ఎస్ఈ(సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, ఇతర జిఎంలు, వివిధ విభాగాల ఇంజనీర్లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిగూడలో ఘనంగా వినాయకుని పూజలు.

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్ ఆకాంక్షించారు**



యాచారం,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,సెప్టెంబర్ 15:మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్ పాల్గొని వినాయకుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్‌తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# కఠోర శ్రమతోనే విజయాలు సాధ్యం

ఇబ్రహీంపట్నం, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్




15:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఎంపీ పటేల్ గూడ, పరిధిలో గల విశ్వేశ్వరయ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.శివకుమార్ సైంటిఫిక్ ఆఫీసర్ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఆటోమిక్ ఎనర్జి భారత ప్రభుత్వం) హాజరై మాట్లాడుతూ..కఠోర శ్రమతోనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఎమ్ దేవానంద్ (పి హెచ్ ఓ ఎమ్ ఈ, టిజి)మాట్లాడుతూ.. ప్రతిభను మరింతగా నిరూపించుకుని సమాజానికి దేశానికి సేవ చేయాలని సూచించారు. సెక్రటరీ కె.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. మోక్షం గుండం విశ్వేశ్వరయ్య గారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడే తత్వం ఉంటే విజయానికి చేరువవుతారని ఆ మహానుభావుడు పేరుతోనే కళాశాలనునడుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి రమేష్,హెచ్ ఓడీలు, ప్రొఫెసర్స్, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ పూజా కార్యక్రమం



బస్వాయిపల్లి జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 15:బస్వాయిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద సోమవారం గణేష్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్వ శివకుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాభివృద్ధి జరగాలని గణేశుడిని ప్రార్థించారు.

## గడ్డిఅన్నారంలో అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఎల్బీ నగర్,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,సెప్టెంబర్ 15: తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తూ, పేదల ఆకలి తీర్చడంతో పాటు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ అన్నారు. మంగళవారం శ్రీ



కోదండరాంనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో రేషన్ డీలర్ల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ నవనీత తో కలిసి మాజీ కౌన్సిలర్ ప్రేమ్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్ బాబు,సీనియర్ నాయకుడు పండరినాథ్ గౌడ్ , డింపు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ మహాగణపతికి 51 ఫీట్లు కడవా, 51 ఫీట్లు గాయత్రి, పంచ అందించారు

మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 15 జల్‌పల్లి:శ్రీ రామ కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గల ఊరి మహాగణపతికి 21 ఫీట్లు గాయత్రి 21 ఫీట్లు కండువా ఫీట్లు పంచ అలాగే బాలాపూర్ మహాగణపతి కూడా 51 ఫీట్లు



కడవా 51 ఫీట్లు గాయత్రి పంచ ఇవ్వడం జరిగింది. శ్రీరామ్ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం ఆధ్వర్యంలో యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు శాఖ నారాయణ కర్నాటి శ్రీహరి అవారి రమేష్ .సంఘం అధ్యక్షులు మసున రవికుమార్ మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ. నవభారత సంఘం అధ్యక్షులు. నవపేట్ ఆంజనేయులు. పద్మశాలి సంఘం కార్యదర్శి భీమనపల్లి వెంకటేష్.. కోశాధికారి కెంచె శ్రీకాంత్ ,పాలకవర్గ సభ్యులు కంది బిక్షపతి (చందు) మరియు ఒగ్గు శ్రీనివాస్, గుజ్జరి. మహేష్ పున్న వంశీ కిట్టు. వర్కాల గణేష్,గుత్తి రాఘవేంద్ర, నీలి నరసింహ, అవ్వారీ మహేష్,నాని కలిసి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

**లింగోజిగూడ, చంపాపేట డివిజన్లలో ఘనంగా గణనాథుడి పూజలూ**

ఎల్ బీ నగర్,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 15:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లింగోజిగూడ, చంపాపేట డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో గణనాథుడి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.లింగోజిగూడ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి జగన్నాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ శంకర్ ఆధ్వర్యంలో మామిడి జగన్నాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అదేవిధంగా చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ మాధవ్ నగర్ కాలనీలో వారధి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కాలనీ అంతా పండుగ వాతావరణం నెలకొంది.

## సామాజిక సేవలో డా.కొండూరు హరినారాయణరెడ్డికి జీవితకాల సాఫల్య పురస్కారం

ఆంధ్రప్రదేశ్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 15:ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు డా.కొండూరు హరినారాయణరెడ్డికి సామాజిక సేవా రంగంలో విశేష కృషికి జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. ఐదు దశాబ్దాలకు పైగా సమాజ సేవలో కొనసాగుతున్న ఆయన సేవలను గుర్తించిన గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం ఈ పురస్కారాన్ని అందజేసింది. చిన్ననాటి నుంచే సమాజ సేవపై ఆసక్తిని పెంచుకున్న ఆయన విద్యాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాలు, మత సంస్థలకు సహకారం, అణగారిన వర్గాల అభ్యున్నతి తదితర సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు.సామాజిక సేవలో భాగంగా ఆయన దాదాపు 6,000 వివాహాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వివాహాలు నిర్వహించడంలో సహకరించడంతో పాటు, అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచినట్లు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం పేర్కొంది.విద్యను ప్రోత్సహించడంలోనూ, ఆధ్యాత్మిక సంస్థల నిర్మాణంమరియునిర్వహణకుతోడ్పాటునందించడంలోనూ హరినారాయణరెడ్డి చేసిన సేవలుప్రశంసనీయమని తెలిపింది. ప్రజా సంక్షేమం, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన దీర్ఘకాలిక సేవలను పరిగణనలోకి తీసుకుని జీవితకాల సాఫల్య పురస్కారాన్ని రికార్డుల్లో



నమోదు చేసినట్లు సర్టిఫికేట్‌లో పేర్కొన్నారు.గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు డా. జేవియర్, కార్యదర్శి క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో ఈగుర్తింపు నమోదైంది. ఫోరం కోఆర్డినేటర్ శ్రీకాంత్, బింగి నాగేందర్ గౌడ్, కుసుమ భోగరాజు తదితరులు ఈసందర్భంగా హరినారాయణరెడ్డిని అభినందించారు. సామాజిక సేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆయనకు లభించిన ఈ గుర్తింపు పలువురికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## రైతులకు కిట్ల పంపిణీ.. శిక్షణ కార్యక్రమం

చిట్యాల,నల్లగొండ, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 15:జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్?2026లో భాగంగా చిట్యాల మండలం గుండ్రంపల్లి రైతు వేదికలో మంగళవారం సహజ వ్యవసాయం చేస్తున్న రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి కిట్లను పంపిణీ చేశారు. ప్రతి రైతుకు అందించిన బ్యాగులో సహజ వ్యవసాయ విధానాలను వివరించే బుక్లెట్, క్యాలెండర్, గుర్తింపు కార్డు, పెన్ను, నోట్‌బుక్ తదితర సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి సహజ పద్ధతుల్లో పంటలు సాగు చేయడమే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తద్వారా నాణ్యమైన, కలుషిత రహిత ఆహారాన్ని ఉత్పత్తి చేసి ప్రజలకు అందించవచ్చన్నారు.గుండ్రంపల్లి గ్రామంలో పలువురు రైతులు ఇప్పటికే సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. మిషన్ ద్వారా రైతులకు ప్రభుత్వం నుంచి పలు ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలిపారు. సహజ పద్ధతుల్లో పండించిన పంటలకు సర్టిఫికేషన్ కల్పించడంతో పాటు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు లభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చిట్యాల మండలంలోని ఇతర రైతులు కూడా సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని



సూచించారు. ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో గుండ్రంపల్లి ఏఈఓ నవీన్‌రెడ్డి, సహజ వ్యవసాయ రిసోర్స్ పర్సన్లు మంగమ్మ, గోపగాని కవిత, రవితేజ, కోటేశ్వరరావు, బొడిగ సైదులు, గోపగాని లింగస్వామి, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, దోర్నాల లింగయ్య, మందుల అనిత, గోపగోని రాందాస్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పనులకు గ్రామసభలో తీర్మానాలు.

చిట్యాల,నల్లగొండ, జ్యోతి ప్రభంజనం సెప్టెంబర్ 15:గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేపట్టిన విబి రాంజీ పైలట్ ప్రాజెక్టులో భాగంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ వద్ద మంగళవారం తొలి గ్రామసభ ను అధికారులు నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి అవసరమైన వివిధ అభివృద్ధి పనులను గుర్తించి, వాటిపై తీర్మానాలు చేసేందుకు ప్రజల నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ పథకం కింద గ్రామాల్లో మౌలిక వసతులు, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన 317 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉన్నట్లు అధికారులు గ్రామసభలో వివరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను




ఎంపిక చేసి ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిగ్రామంలో అవసరమైన పనులపై ప్రజల నుంచి దరఖాస్తులు, ప్రతిపాదనలు స్వీకరించేందుకు మూడు రోజుల పాటు అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు తమ పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దరఖాస్తుల రూపంలో అందజేయాలని సూచించారు.ఈ పథకం ద్వారా గ్రామాల్లో పంప్ ప్లాంట్లు, ఇంకుడు గుంతలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, డ్రైనేజీలు, పాఠశాలల ప్రహరీ గోడలు, కొత్త భవనాలు, వంటగదులు తదితర అనేక అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు వివరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసుకోవడం ద్వారా స్థానిక సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు గ్రామ మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిల్లా పాండు, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, సర్పంచులు బొంతల చంద్రారెడ్డి, ఆవుల సుందర్, బొంగునిచెరువు సర్పంచ్ కాటం ఆశయతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మౌన గీతం నా అధరాలు

నీ అధరాలపై మౌనగీతం పాడగానా చూపులు
నీ చూపుల్లో మధురంగా కలవగా



నీ చిరునవ్వు నా గుండెలో వసంతమై విరియగా
నీ దగ్గరితనం నా ఊపిరికి పరిమళమై చేరగా
నీ కౌగిలి వెచ్చదనం నన్నంతా చుట్టుకోగానా మనసు
నీ ప్రేమలో నెమ్మదిగా కరిగిపోగా
నీ పలుకులు తేనెల జల్లులై నన్ను తడపగా
నీ స్పర్శ వెన్నెలలా నాలోకి జారిపోగా
నాలో దాచుకున్న తాపం మెల్లగా మేల్కొనగా
నీ సాన్నిధ్యం నా ప్రతి క్షణాన్ని మత్తెక్కించగా
నిశ్శబ్దంలోనూ మన హృదయాలు మాటలాడగా
చీకటిలోనూ నీ ముఖమే వెన్నెలై కనిపించగా
నీ భుజంపై నా తల వాల్చి సేదతీరగా
నీ గుండె చప్పుడే నాకు ప్రేమరాగమై వినిపించగా
నీ వేళ్లను నా వేళ్లతో ముడివేసి
మన మధ్య దూరాలన్నీ కరిగిపోవాలని కోరగా
నీ కళ్లలో నన్ను నేను చూసుకుంటూ
ఈ లోకాన్నే కాసేపు మరిచిపోవాలనిపించగా
నీ ఊపిరి వెచ్చదనం నా ఊపిరిని తాకగా
మనసులోని మౌన వాంఛలు కవితలై పొంగగా
నీ నవ్వు నా రాత్రికి నక్షత్రమై మెరవగా
నీ కౌగిలి నా అలసటకు ఓదార్పై మారగా
నీ సమీపం నా హృదయానికి పండుగై నిలవగా
ప్రతి క్షణం మరొక జన్మలా అనిపించగా
ప్రతి చూపు ఒక మధురమైన వాగ్దానమై మారగా
ప్రతి స్పర్శ ప్రేమకు కొత్త అర్థం చెప్పగా
నీతో గడిపే నిమిషాలు కాలాన్నే ఆపాలని కోరగా
నీ ఒడిలో ఈ ప్రపంచాన్ని మరచి పోవాలనిపించగా
మన ప్రేమకు మాటలు చాలవని హృదయం చెప్పగా
నీతోనే ఈ మధురమైన రాత్రి కలలా నిలిచిపోవాలని కోరుతున్నాను.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.
చరవాణి : 9866179385

## మృతురాలి కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

యాచారం, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 15:మండలం లోని బొల్లిగుట్ట తండాకు చెందిన సభావత్ పీక్లి ఇటీవల మృతి చెందారు.ఆ విషయం తెలుసుకున్న బి ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్



చంద్రశేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా నిలుస్తూ రూ.10 వెల ఆర్థిక సహాయం అందజేశారు.ఆ కుటుంబానికి కష్టకాలంలో తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన చంద్రశేఖర్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు సభావత్ హరీశ్వర్, నూకం శ్రీలత?మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్గమల్ల రవి, బర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంతన్ గౌరెల్లి లో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

యాచారం,జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 15: మండల పరిధిలోని



మంతన్ గౌరెల్లి గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ హాజరై మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మంతన్ గౌరెల్లి గ్రామంలో కూడా ఉన్న భూస్వామి శీలం నారాయణ రెడ్డి దోపిడీ దౌర్జన్యానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గ్రామంలో ఉన్న భూములు దున్నేవానికే భూములు దక్కాలని కామ్రేడ్ కృష్ణమూర్తి నాయకత్వాన జరిగిన పోరాటంలో కామ్రేడ్ బొడ్డులాలు నాయక్ కీలక పాత్ర పోషించారు. కామ్రేడ్ బొడ్డులాలు నాయక్ మంతన్ గౌరెల్లి గ్రామంలో ఉంటే మా ఆటలు సాగవని భూస్వామి శీలం నారాయణ రెడ్డి నైజాం రజాకార్లు పోలీస్ మిల్ట్రీ అందరు కలిసి దారుణంగా పట్టుకొని కాల్చి సజీవ బొంద పెట్టారు. అదేవిధంగా తెలంగాణ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన 4,500 మంది తమ రహణాల అర్పించిన చరిత్ర కమ్యూనిస్టుపార్టీది అని అన్నారు. 3,000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా10 లక్షల ఎకరాలు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఏ సంబంధం లేని బిజెపి పార్టీ చరిత్రను వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గ్రామంలో యువత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కామ్రేడ్ బొడ్డు లాలు నాయక్ ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. చందు నాయక్,మండల కమిటీ సభ్యులు తావు నాయక్, జగన్, విప్లవ కుమార్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి వి. భూషణ్, నాయకులు గణేష్,బట్టు జంగయ్య, భాస్కర్ కుమార్, గోపాల్, రవి నరసింహ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### - భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి
### - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి
### - యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
### - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడంతో పాటుగా యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు భూముల విస్తీర్ణం ఎంజాయర్ల వివరాలు పాత రెవెన్యూ రికార్డులు క్షేత్రస్థాయి కొలతలు రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు మ్యాప్‌లు క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా వారి సంఖ్య భూ వివరాలు పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఐదు గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా మూడు గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం సరైన సమాచారం



అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు తరగతి గదులు వసతి గృహాలు ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి భోజనం క్రీడలు ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు సాంకేతిక నిబంధనలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలపై త్వరలో మీటింగ్: కే ఎల్ ఆర్

### గుమ్మడవెల్లి తండాలో తాగునీటి కోసం స్థానికుల వినతి
### పార్టీ పదవులన్నీ త్వరలో భర్తీ చేస్తాం: కిచ్చెన్నసామాజిక న్యాయం పాటిస్తూ సొసైటీ బ్యాంకుల పదవులు
### తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో భేటీ

మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 15:పార్టీ పదవులు, సొసైటీ బ్యాంకు ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవుల్లో సామాజిక న్యాయం పాటించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలకు ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజా పాలన, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన



విధానంతోపాటు... పార్టీ సీనియర్లు, ఎస్సి,, ఎస్టీ,,బీసీ , మైనార్టీ వర్గాలకు దామాషా ప్రకారం పదవులు కల్పించాలని కోరారు. కాలనీల సమస్యలపై త్వరలో సమావేశం: లక్ష్మారెడ్డి×బడంగ్ పేట, నాదర్ గుల్, బాలాపూర్, మీర్ పేట, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్ డివిజన్లలో నెలకున్న కాలనీల సమస్యలపై త్వరలోనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తీర్చేందుకు ఆయా శాఖల అధికారులతో కాలనీల ప్రెసిడెంట్స్, ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నేతలతో త్వరలో ప్రత్యేక సమావేశం ఉంటుందని కిచ్చెన్నగారు చెప్పారు. ×గుమ్మడవెల్లి తండాలో మంచినీటి సమస్యకు పరిష్కారం: కే ఎల్ ఆర్ కందుకూరు మండలం గుమ్మడవెల్లి తండాలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రోడ్ల వెడల్పు, మరమ్మతులకు విద్యుత్ స్థంబాలు అడ్డంకిగా మారయని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కిచ్చెన్నగారి దృష్టికి తెచ్చారు. అధికారులు సమన్వయం చేసుకుని వెంటనే గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టాలి!

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య

యాచారం,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 15, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ చేస్తున్న



ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలం లోని ధర్మన్నగూడ గ్రామంలోఅమరవీరుల స్తూపం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. అంజయ్య మాట్లాడుతూ.. భూస్వాములు, జాగీర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు, రైతులు ఏకమై పోరాటం సాగించారని తెలిపారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టి చాకిరీ నిర్మూలించాలని నినదిస్తూ సాగిన పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. నైజాం పాలకులు, రజాకార్లు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఈ పోరాట ఫలితంగా సుమారు 3 వేల గ్రామాలు విముక్తి చెంది గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని, లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర ఉందన్నారు. అనంతరం భూ సంస్కరణలు, సీలింగ్, గైరాన్, టెనెంట్, పోరంబోకు తదితర భూములకు సంబంధించిన చట్టాలు రావడానికి ఈ పోరాటం పునాది వేసిందన్నారు. ఇంతటి చారిత్రక పోరాటాన్ని వక్రీకరించి హిందూ?ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం ద్వారా ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అంజయ్య ఆరోపించారు. నేటి యువత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వాస్తవ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎం. బాల్‌రాజ్, మాజీ వైస్ ఎంపీపీ ఎం. శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ ఎం. బాషయ్య, సీపీఎం శాఖ కార్యదర్శి పి. రమేష్, ఎం. రాములు, ఎన్. సత్తయ్య, ఎం. సత్తయ్య, జి. శ్రీశైలం, జె. ఆనంద్, రామారావు, రామకృష్ణ, నర్సింహ, రాములు, కేశవులు, మధు, దశరథ, పుణ్యాలు, సుశీల, భారతమ్మ, రోషమ్మ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఐ ఆర్ లతో సత్యాన్ని అణచలేరు

### సైబర్ క్రైమ్ పోలీసుల ఎదుట హాజరైన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు

జ్యోతి ప్రభంజనం, ఎల్‌బీనగర్ ప్రతినిధి: సోషల్ మీడియా పోస్టుకు సంబంధించి కొంతమంది కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు తనపై నమోదైన ఎఫ్ ఐ ఆర్ విషయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు సైబర్ క్రైమ్ పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్యాప్తు అధికారులకు అవసరమైన సమాచారం, వివరణలను అందించినట్లు ఆమె తెలిపారు. తనకు దాచాల్సిందేమీ లేదని, భయపడాల్సిన అవసరం కూడా లేదని రంగేశ్వరి నాయుడు పేర్కొన్నారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నానని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులు రాజకీయ కక్షలతో పోలీసు వ్యవస్థను, న్యాయ ప్రక్రియను ఉపయోగించుకుని రాజకీయ స్వరాలను అణచివేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కుతో పాటు, అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు, ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ఉందని పేర్కొన్నారు. తప్పుడు కేసులు, రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులకు తాను ఏమాత్రం భయపడబోనని స్పష్టం చేశారు. ప్రజల తరపున, ప్రజా సమస్యలపై తన గొంతును మరింత ధైర్యంగా వినిపిస్తూనే ఉంటానని అన్నారు. ఎఫ్ ఐ ఆర్ లతో సత్యాన్ని అణచలేరని,




బెదిరింపులతో ప్రజాస్వామ్య స్వరాన్ని మూయించలేరని రంగేశ్వరి నాయుడు పేర్కొన్నారు. రాజ్యాంగం, చట్టం, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, చివరికి సత్యమే గెలుస్తుందని అన్నారు. ప్రజలే అంతిమంగా తీర్పు చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు.

printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com